గడపగడపకూ.. బీఆర్ఎస్

అచ్చంపేట : ఇంటింటి ప్రచారంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్

అచ్చంపేటలో ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులు

అమ్రాబాద్ : మద్దిమడుగులో ఇంటింటి ప్రచారం...

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 28 : బీఆర్ఎస్ పార్టీ అందించిన ఫలాలను గడపగడపకూ పథకం ద్వారా శనివారం 12, 2 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ నర్సింహ గౌడ్, కౌన్సిలర్లు కుతుబుద్దీన్, నిర్మలా బాలరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో కాలనీల సమావేశాలు ఏర్పాటు చేసి మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలు అడిగారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ఫలాలను కావాల్సిన ఫలాలను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయంపై స్థానిక వార్డుల సభ్యులు మున్సిపాలిటీ పనులపై సంతృప్తి చెందగా ఇంకేమైనా సమస్యలుంటే తమ దృష్టికి వస్తే సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తాగునీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీలు వీటన్నింటిని ప్రజల ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని వచ్చే నెలలో జరిగే ఎన్నికలలో అభ్యర్థి గువ్వల బాలరాజును గెలిపిస్తే ఈ ప్రాంతంతో పాటు, రాష్ట్ర ప్రజల సమస్యలు తీరుతాయని ఆయన అన్నారు. ప్రస్తుతం సమస్యలు లేవని ఏమైనా ఉంటే తమ దృష్టికి తెస్తామని ఓటర్లు తెలిపారు.

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్, అక్టోబర్ 28 : దండోర మండల నాయకుడు తాడం మల్లన్న ఆధ్వర్యంలో శనివారం ముమ్మరంగా ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ముందుగా మద్దిమడుగు పబ్బతి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మద్దిమడుగు గ్రామంలో అదేవిధంగా వ్యాపార సముదాయంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యన మాట్లాడుతూ ప్రజల నుంచి బీఆర్ఎస్‌కు అశేష స్పందన వస్తుందని తెలిపారు. ఎన్నికలో కారుగుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రిని, స్థానిక మ్మెల్యే గువ్వల బాలరాజును అధిక మెజారిటీతో గెలిపించుకుటామన్న విశ్వాసంతో ప్రజలు ఉన్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నేతలు వెంకటయ్య, మంద వెంకటయ్య, శ్రీరామ్, తిరుపతయ్య, సురేశ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే గెలుపునకు నాంది

బల్మూరు, అక్టోబర్ 28 : తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే గెలుపునకు నాంది అవుతుందని బీఆర్ఎస్ నాయకులు రాజేందర్‌గౌడ్, ప్రేమ్‌రావు, సూల్తాన్, చందు, ముస్తాక్, శ్రీను, నిరంజన్‌లు శనివారం అన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యేగా ముచ్చటగా మూడోసారి గువ్వల బాలరాజు గెలువడం ఖాయమన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా గువ్వల గెలుపును ఎవరు అపలేరన్ని వారు సూచించారు. అచ్చంపేటను గువ్వల, తెలంగాణ రాష్ట్రంను సందర్భంగా యన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్నివిధాలా అభివృద్ధి చేశారన్నారు.

భక్తిశ్రద్ధలతో సత్యనారాయణస్వామి వ్రతాలు

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు

లింగాల, అక్టోబర్ 28 : స్థానిక కోదండరామాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూధర్మప్రచార పరిషత్ నాగర్‌కర్నూల్ ఆధ్వర్యంలో శనివారం భక్తిశ్రద్ధలతో సామూహిక సత్యనారాణస్వామి వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో 25 జంటలు సత్యనారాయణస్వామి నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అర్చకులు సుదర్శనచార్యులు, రామాచార్యులు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో లోకకల్యాణాన్ని పురస్కరించుకొని సామూహిక వ్రతాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా హిందూధర్మాన్ని కాపాడుకోవడానికి ఇలాంటి సామూహిక వ్రతాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 28 : అచ్చంపేట పట్టణంలోని 18వ వార్డులోని మనికామ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు శనివారం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్యపడొద్దని భరోసా కల్పించారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆడపిల్లలను చదవనిద్దాం.. ఎదగనిద్దాం

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 28 : బేటీబచావో.. బేటీపడావో కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని బుడ్డతండా గ్రామ పంచాయతీలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారిణి సృజన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం, మహిళ, శిశు సంక్షేమం కోసం పలు కార్యక్రమాలను చేపట్టిందన్నారు. సమాజంలో కలిగిన రుగ్మతలపట్ల అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. అంగన్‌వాడీ పరిధిలోని కిశోర బాలికలకు ఎదిగే పిల్లలకు రక్తహీనత లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాధిక, విజయమణెమ్మ, వెంకటమ్మ, యశ్వంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడారంగానికి ప్రభుత్వం పెద్దపీట

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు

■ ఎమ్మెల్యే డా.గువ్వల బాలరాజు

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 28 : క్రీడారంగానికి తెలంగాణా ప్రభుత్వం పెద్దపీట వేసిందని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డా.గువ్వల బాలరాజు అన్నారు. శనివారం అచ్చంపేట పట్టణంలోఎన్టీఆర్ స్టేడియంలో అచ్చంపేట ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌కు హాజరై మాట్లాడారు. తెలంగాణా ప్రభుత్వంలో క్రీడాకారులను ప్రోత్సహించి వారికి కావాల్సిన మౌలిక వసతులు సమకూర్చి, అత్యాధునిక వసతులతో స్టేడియం నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

విద్యార్థులను పాఠశాలలకు పంపించాలి

తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న సీఎంవో వెంకటయ్య

లింగాల, అక్టోబర్ 28 : విద్యార్థులకు తరుచుగా పాఠశాలకు పంపేవిధంగా తల్లిదండ్రులు కృషి చేయాల్సిన బాధ్యత ఉందని జిల్లా సీఎంవో వెంకటయ్య అన్నారు. శనివారం మండలంలోని అవుసలికుంట ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంవో వెంకటయ్య మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో ఉన్నంత వరకే ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఉంటుందని ఇంటికి చేరుకున్నాక పూర్తి బాధ్యత తల్లిదండ్రులే తీసుకొని చెడు అలవాట్లకు బానిస కాకుండా చూసుకోవాలన్నారు.కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం తాహేర్‌పాష, రాములునాయక్ పాల్గొన్నారు.

నవంబర్1న మండల సర్వసభ్య సమావేశం

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 28 : మండల సర్వసభ్య సమావేశం నవంబరు ఒకటో తేదీన మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తారని ఎంపీడీవో మధుసూదన్‌గౌడ్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీపీ శాంతాబాయి అధ్యక్షతన నిర్వహిస్తారని జెడ్పీటీసీ, సర్పంచ్‌లు,ఎంపీటీసీలు , కో ఆప్షన్ మెంబర్, మండల గ్రామస్థాయి అధికారులుహాజరుకావాలని ఆయన తెలిపారు.

దర్గాలో ప్రత్యేక పూజలు

చారకొండ, అక్టోబర్ 28 : మండలంలోని జూపల్లిలో దర్గాలో వెల్దండ సింగిల్ విండో చైర్మన్ భాస్కర్‌రావు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాలేమియా, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు సిరాజ్, నాయకులు తిరుపతయ్య, ముస్తాఫముజ్జు, బిక్కన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి

అచ్చంపేటలో వాల్మీకి పూజలు చేస్తున్న దృశ్యం

లింగాల: అంబట్‌పల్లిలో..

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 28 : వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని బోయ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లేశ్ కోరారు. శనివారం ఆది కవి, రామాయణ గ్రంథ సృష్టికర్త వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా పట్టణంలోని అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారుకార్యక్రమంలో తిరుపతయ్య, పర్వతాలు, ఖాజా, పాండు, శివ, శంకర్, నరేశ్, రాము తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల, అక్టోబర్ 28 : మండలంలోని అంబట్‌పల్లిలో బస్టాండ్ కూడలిలో శనివారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ వాల్మీకి రామాయణాన్ని రచించిన గొప్ప మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ నారాయణగౌడ్, ఉపసర్పంచ్ జనార్దన్, కుల సంఘాల నాయకులు భాషా, బస్వరాజ్, మన్సూర్, సంఘం నాయకులు పెద్దకాశన్న, లక్ష్మణ్, బాలయ్య, రాజు, లింగస్వామి, వెంకటేశ్, సైదులు, మల్లేశ్, పాల్గొన్నారు.

చికిత్సపొందుతూ బీఆర్ఎస్ కార్యకర్త మృతి

వంగూరు, అక్టోబర్ 28 : మండలంలోని మాచినేనిపల్లికి చెందిన బీఆర్ఎస్ మహిళా కార్యకర్త ఆర్కపల్లి సాలమ్మ (46) అనారోగ్యానికి గురై దవాఖానలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆదేశాల మేరకు సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక బీఆర్ఎస్ నేతలు రాజేందర్‌రెడ్డిలు మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు దేవేందర్, తిరుపతయ్య, వెంకటయ్య, జ్యోతి, పరమేశ్ వున్నారు.

ముమ్మరంగా పోలీసుల తనిఖీలు

వంగూరు, అక్టోబర్ 28: రాష్ట్ర శాసనసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మండలంలోని హైదరాబాద్–శ్రీశైలం ప్రధాన రహదారిపై కొండారెడ్డిపల్లి శివారులో కేంద్ర బలగాలతో కలిసి ఎస్సై కురుమూర్తి ఆధ్వర్యంలో శనివారం పోలీసులు వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై కురుమూర్తి మాట్లాడుతూ ఎలాంటి నగదుకు సంబంధించిన రసీదులు లేకుండా తరలిస్తే వాటిని సీజ్ చేస్తామన్నారు.